విశాలాంధ్ర గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

జీవో నెంబర్ వన్‌పై దుష్ప్రచారం తగదు

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : ప్రజల ప్రాణాల రక్షణకే జీవో నెంబర్ వన్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి సీఎం జగన్ పై చంద్రబాబు అండ్ ఎల్లో మీడియా దుష్ప్రచారం తగదని మాజీ మంత్రి కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు కురసాల కన్నబాబు ఎదురు ప్రశ్నించారు. కాకినాడ వైద్యనగర్ తన క్యాంపు కార్యాలయంలో కన్నబాబు మాట్లాడుతూ అబద్దాల ఫ్యాక్టరీలకు ఓనర్ చంద్రబాబు పదేపదే అబద్ధాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లి చీకటి జీవో అని రోడ్ షోలు చేయొద్దని ప్రజల్లోకి తిరగవద్దని పదేపదే ముఖ్యమంత్రి సీఎం జగన్ పై అబద్ధపు ప్రచారాన్ని చంద్రబాబు అనడం మానుకోవాలని హితవు పలికారు. 1861లో ఆనాటి జీవోలో ఏ రకంగా పొందుపరిచారు. ఒకసారి ఎల్లో మీడియా చూసి ప్రజలకు వివరించాలని తెలిపారు. ఇరుకు సందుల్లో జన సమీకరణ చేసి మీటింగులు పెట్టడం వలన జన మాన ప్రాణాలు నష్టం కలుగుతుందనే ఉద్దేశంతో ప్రజల ప్రాణాలే రక్షణగా ఈ చట్టం తేవడం జరిగిందని అన్నారు.

విద్యార్థులకు శానిటేషన్ కిట్ల పంపిణీ

విశాలాంధ్ర - కాట్రేనికోన : పేద పిల్లలకు సాయం చేయాలన్న సామాజిక స్పృహతో ఉపాధ్యాయుడు లంకే హేమ శ్రీనివాసరావు ఫేస్‌బుక్‌లో ఒక్క రూపాయి ఛాలెంజ్ అంటూ పోస్ట్ పెట్టి 31 వేలు ఆర్థిక సహాయం సేకరించడం అభినందనీయమని కాట్రేనికోన మండల విద్యాశాఖ అధికారి బొజ్జ రమణశ్రీ కొనియాడారు. కాట్రేనికోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వందమంది విద్యార్థిని, విద్యార్థులకు శానిటేషన్ కిట్లను ఆయన పంపిణీ చేశారు. ప్రతి ఏటా పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి పారితోషిక బహుమతిగా అందించేందుకు మిగిలిన సొమ్ము రు.18,227 చెక్కును పాఠశాల హెచ్‌ఎం నూలు వెంకటేశ్వరరావుకు ఎంఈఓ చేతుల మీదుగా అందజేశారు. ఉపాధ్యాయుడు హేమను హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

కాట్రేనికోనలో ఇదేం ఖర్మ

విశాలాంధ్ర - కాట్రేనికోన : వైసీపీ పాలనలో రాష్ట్రం తిరోగమనంలో పయనిస్తూ అన్ని వర్గాల ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని తెలుగుదేశం నాయకుడు, మాజీ జెడ్పీటీసీ నాగిడి నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. శనివారం కాట్రేనికోన పంచాయతీ పరిధిలో లచ్చిరాజు చెరువు, కొత్తపాలెం, తామరచెరువు తదితర ప్రాంతాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. నాయకులు, కార్యకర్తలు ఇంటింటా వెళ్లి ప్రజలకు వైసీపీ వైఫల్యాలను వివరించారు. నినాదాలతో కూడిన కార్డులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు జొన్నాడ రాజారావు, బీసీ సెల్ అధికార ప్రతినిధి విత్తనాల వెంకటరమణ, నాయకులు వెంట్రు సుధీర్, వాసంశెట్టి రాజేశ్వరరావు, కంచర్ల కృష్ణ, విత్తనాల బుజ్జి, సత్తాల ప్రసాద్, నేలపాటి చంచలరావు, గుత్తుల సూరిబాబు, బొక్క రమణ తదితరులు పాల్గొన్నారు.

యువశక్తి పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - అమలాపురం : జనసేన పార్టీ యువత సమస్యలపై గళమెత్తుతూ ఈనెల 12న శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో యువశక్తి పేరిట బహిరంగ సభ ఏర్పాటు చేసింది. దానికి సంబంధించిన ప్రచార గోడ పత్రికను శనివారం అమలాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్లా శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ళ నాగ సతీష్, మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను, కంచిపల్లి అబ్బులు, లింగోలు పండు, ఆర్‌డియస్ ప్రసాద్, పడాల నానాజీ, తిక్క ప్రసాద్, నాగ మానస, పోలిశెట్టి చిన్ని, వాకపల్లి వేంకటేశ్వరరావు, బండారు వెంకన్న బాబు, పోలిశెట్టి కన్నా, గంగబత్తుల కిషోర్, నల్లా వేంకటేశ్వర రావు, లోవరాజు, పవన్ మహేష్, నిమ్మకాయల రాజేష్, పప్పుల నానాజీ, కంకిపాటి గోపి, గుబ్బల శేఖర్, కరాటం వాణి, బండారు సురేష్, పెదమల్లు మణికంఠ మరియు జనసైనికులు, నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు నిర్మిస్తాం

విశాలాంధ్ర - దేవరపల్లి : అర్హులైన పేదలందరికీ ఇళ్లు నిర్మిస్తామని ఎంపీపీ కేవీకే దుర్గారావు పేర్కొన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద గృహ నిర్మాణ దినోత్సవంలో భాగంగా లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశంలో ఎంపీపీ దుర్గారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అర్హులైన పేదలందరికీ సొంత ఇండ్లు ఉండాలనే ఉద్దేశంతో ఈ పథకం ప్రవేశపెట్టారన్నారు. రెండవ పేజ్ లో గోపాలపురం నియోజకవర్గంలో ఇండ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. ప్రతి కుటుంబంలో లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. దేవరపల్లిలో ప్రస్తుతం 950 ఇండ్లు మంజూరు అయ్యాయని, మరో 400 ఇళ్లకు ప్రతిపాదన పంపించామని తెలిపారు. అర్హులైన వారు ఉంటే స్థలానికి దరఖాస్తు చేసుకోవచ్చని దుర్గారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ అసిస్టెంట్ ధర్మారావు, సర్పంచ్ కడిమి వీర కుమారి, ఉప సర్పంచ్ వెలగా సాంబశివరావు, ఏఎంసీ డైరెక్టర్ దుగ్గిన గంగాధరరావు, వైసీపీ నేతలు మాధవరపు వెంకటేశ్వరరావు, పచ్చ రాంగోపాల్, కడిమి రాజు, మల్లబత్తుల మహాలక్ష్మి, కామిశెట్టి శిరోమణి, పల్లికొండ రామలక్ష్మి, గ్రామ కార్యదర్శి కిషోర్, వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జీవో నెం.1 రద్దు చేయాలి

విశాలాంధ్ర - దేవరపల్లి : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.1ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేవరపల్లిలో శనివారం స్థానిక బస్టాండ్ వద్ద జనసేన, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి జీవో ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జనసేన గోపాలపురం నియోజకవర్గ నాయకులు డి సువర్ణరాజు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడానికి ఏర్పాటు చేస్తున్న సభలను పెట్టుకోవడానికి వీలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం జీవో తీసుకురావడం దారుణం అన్నారు. దేశ చరిత్రలో ఇటువంటి జీవో ఎక్కడ లేదని రాష్ట్ర ప్రభుత్వ తీసుకురావటం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో జగన్ పాదయాత్రలు, ఓదార్పు యాత్రలు, సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించారని, ప్రభుత్వంలో లేనప్పుడు ఒక విధంగా, అధికారంలో ఉండగా మరొక విధంగా మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు కంబాల సత్తిబాబు, సిర్రా రామారావు, ఐ ఎఫ్ టీవి నాయకులు పి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అవ్వ తాతలకు ఆర్థిక భరోసా జగనన్న పెన్షన్ కానుక

విశాలాంధ్ర - మామిడికుదురు : ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేకపోయినా కష్టాలు తెలిసిన వ్యక్తిగా తలుపు తట్టి పెన్షన్ అందించేలా వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందని రాజోలు, పి గన్నవరం ఎమ్మెల్యేలు రాపాక వరప్రసాదరావు, కొండేటి చిట్టిబాబులు అన్నారు. మామిడికుదురు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపిడివో కారుపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నూతన పెన్షన్లను ఎమ్మెల్యేలచే పంపిణీ చేశారు. మండల పరిధిలోని 18 గ్రామాల్లో 322 మంది పింఛనుదారులకు తొమ్మిది లక్షల పదకొండు వేల ఏడు వందల యాభై రూపాయలు పింఛన్లు పంపిణీ చేశారు. పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సమాఖ్య అధ్యక్షుడు అడబాల తాత కాపు, జెడ్పీటీసీ కసిరెడ్డి అంజిబాబు, నగరం పిఏసీ ఎస్ చైర్మన్ కటకంశెట్టి ఆదిత్య, ఏఎంసీ చైర్మన్ నక్కా కృష్ణవేణి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

అన్నమ్మ చెరువు ఆధునీకరణ పనుల వేగవంతానికి చర్యలు

కలెక్టరు కృతికా శుక్లా వెల్లడి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ పట్టణం 24 డివిజన్ ఘాటి సెంటర్ వద్ద ఉన్న అన్నమ్మ చెరువును(బుద్ధ విహార్ పార్క్) జిల్లా కలెక్టరు కృతికా శుక్లా.. మున్సిపల్ కార్పొరేషన్, స్మార్ట్ సిటీ, డీవీఎంసీ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆధునీకరణ పనుల పురోగతిని కలెక్టరు ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ కాకినాడ పట్టణం ఘాటి సెంటరులో ఉన్న అన్నమ్మ చెరువు ఆధునీకరణ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక శాసనసభ్యులకు 24వ డివిజన్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు త్రాగునీరు సమస్యను పరిష్కరించాలని కోరడంతో ఇక్కడ ఉన్న రెండు వార్డులు ప్రజల తాగునీరు సమస్యలను పరిష్కరించే విధంగా మంచినీటి ట్యాంకును మంజూరు చేయడం జరిగిందన్నారు. రానున్న 12 నెలలలో మంచి నీటి ట్యాంకు నిర్మాణ పనులు పూర్తి చేసుకుని ప్రజలకు తాగునీరు అందుబాటులోకి తీసుకువచ్చినట్టు కలెక్టరు తెలిపారు. తొలుత ఘాటి సెంటర్లో ఉన్న భారతరత్న బి.ఆర్.అంబేద్కర్, డా.బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు కలెక్టరు కృతికా శుక్లా..డీవీఎంసీ కమిటి సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పర్యటనలో కలెక్టరు వెంట వికలాంగుల సహాయ సంచాలకులు ఎ.కామరాజు, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్.నాగ నరసింహారావు, స్మార్ట్ సిటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.సత్యకుమారి, ఎంహెచ్వో డా.కె.పృథ్వీ చరణ్, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డోకుబుర్ర భద్రం మాష్టారు, బండి వీరలింగేశ్వరరావు, కాకినాడ పట్టణ తహసీల్దార్ పీవి.సీతాపతి రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

బధిరుల వసతి గృహం కలెక్టర్ తనిఖీ

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ పట్టణం, సాంబమూర్తి నగర్‌లో ఉన్న ప్రభుత్వ అంధుల వసతి గృహానికి సంబంధించి కొత్తగా స్థలం కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టరు డాక్టర్ కృతికా శుక్లా తెలిపారు. శనివారం కాకినాడ పట్టణం ఇందిరా కాలనీలో ఉన్న ప్రభుత్వ అంధుల ఆశ్రమాన్ని జిల్లా కలెక్టరు కృతికా శుక్లా తనిఖీ చేశారు. వసతి గృహం ప్రస్తుత పరిస్థితి, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, వసతి గృహం గదులు తదితరాలను కలెక్టరు పరిశీలించి అంధులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టరు ప్రభుత్వ బధిరుల పాఠశాల, ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న వికలాంగుల శిక్షణ, ఉత్పత్తి కేంద్రాన్ని, సాంబమూర్తి నగర్ రెవిన్యూ కాలనీలో ఉన్న ప్రభుత్వ బధిరుల బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టరు కృతిక శుక్లా మాట్లాడుతూ కాకినాడ పట్టణంలో డిజేబుల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నడుస్తున్న అంధుల ఆశ్రమం, బధిరుల పాఠశాల, బధిరుల బాలికల వసతి గృహం, వికలాంగుల శిక్షణ ఉత్పత్తి కేంద్రం తదితరాలను తనిఖీ చేసి ఇంకా ఏమేమి సదుపాయాలు కావాలో పరిశీలించి వాటికోసం సిఎస్ఆర్ ఫండింగ్ కింద ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

అధ్యాపకులు బోధనలో వినూత్న పద్ధతులు అవలంబించాలి

విశాలాంధ్ర - కాకినాడ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో ఈనెల 4వ తేదీ నుండి 7వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి (ఏపిఎస్‌సి హెచ్‌ఈ) నేతృత్వంలో కామన్‌వెల్త్ ఎడ్యుకేషనల్ మీడియా సెంటర్ ఫర్ ఆసియా సహకారంతో జెఎన్‌టియుకె ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో "21వ శతాబ్దపు నైపుణ్యాలు, బోధనా పద్ధతులు" అనే అంశంపై నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపి) శనివారంతో ముగిసింది. సాయంత్రం నిర్వహించిన ముగింపోత్సవ కార్యక్రమానికి ఉపకులపతి జివిఆర్. ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా విచ్చేయగా గౌరవ అతిథులుగా రెక్టార్ కెవి రమణ, రిజిస్ట్రార్ ఎల్. సుమలత, ఓఎస్‌డి డి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఎఫ్‌డిసి డైరెక్టర్ ప్రొఫెసర్ పి. సుబ్బారావు చైర్మన్, ఇంక్యుబేషన్ సెంటర్ & స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ కె వెంకటరెడ్డి కన్వీనర్‌గాను, యుసిఇకె ఈసిఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ పి. పుష్పలత కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి ప్రసాదరాజు మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక యుగంలో విద్యార్థులు మెరుగైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే అధ్యాపకులు బోధనలో వినూత్న పద్ధతులను అవలంభించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వర్క్‌షాప్‌లో పాల్గొన్న అధ్యాపకులకు అతిథులు సర్టిఫికెట్‌లను ప్రదానం చేశారు. ఇంత మంచి ప్రోగ్రాం నిర్వహించినందుకు వర్క్‌షాప్‌కు హాజరైన అధ్యాపకులు జెఎన్‌టియుకె ఉపకులపతి, ఇతర నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రిసోర్స్‌పర్సన్‌గా వ్యవహరించిన బెంగుళూరులోని కామన్ వెల్త్ ఎడ్యుకేషనల్ మీడియా సెంటర్ ఫర్ ఆసియా ప్రతినిధి ఎస్ దినకర్‌౦డ్డిని ఉపకులపతి శాలువా, మెమెంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టియుకె డైరెక్టర్‌లు, స్పెషల్ ఆఫీసర్‌లు, ఏపిఎస్‌సిహెచ్‌ఈ నుండి ఎల్లారెడ్డి, శ్రీనివాస్, యుసిఇకె విభాగాధిపతులు, అధ్యాపకుల తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ కోనసీమలో చక్రం తిప్పుతున్న హరీష్ బాలయోగి

విశాలాంధ్ర - అమలాపురం : దివంగత లోక్ సభాపతి జిఎంసి బాలయోగి తనయుడు గంటి హరీష్ మాధుర్ బాలయోగి రాజకీయంగా ఆరితేరారు. ప్రత్యర్థులకు అందని రీతిలో పావులు కదుపుతూ పార్టీ అధిష్టానం నుండి ప్రశంసలు పొందు తున్నారు. అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జిలను సమన్వయం చేసుకుంటూ రానున్న ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేయటమే గాక సంక్రాంతి తరువాత పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేయనున్న పాదయాత్రను విజయవంతం చేసే భాధ్యతను భుజాన వేసుకున్నారు. గడిచిన ఎన్నికల్లో తొలిసారి అమలాపురం ఎంపీ స్థానం నుండి పోటీ చేసి ప్రత్యర్థికి చుక్కలు చూపించి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలైన హరీష్ బాలయోగి ఈసారి తన తండ్రి బాలయోగి అనుయాయుల్ని అందర్నీ కలుపుకునిపోతూ ప్రత్యర్థికి సవాల్ విసురుతున్న హరీష్ అసెంబ్లీ నియోజకవర్గాలలో సైతం పార్టీ అభ్యర్థులను కలుపుకుని పోతూ పార్టీ అభ్యర్థుల విజయానికి బాటలు వేస్తున్నారు. తన తండ్రి గంటి మోహన చంద్ర బాలయోగి అనుసరించిన రాజకీయ పంథాన నడుస్తూ పార్టీ విజయమే లక్ష్యంగా ఎవరిని నొప్పించక ముందడుగు వేస్తున్నారు.

ఉత్కంఠ భరితంగా ముగిసిన కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలంలో రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సూర్య అప్పారావు, గండేపల్లి ఎస్ఐ గణేష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల పాటు జరిగిన కబడ్డీ పోటీలు చివరి రోజు ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. ఫైనల్‌కు తుని టీము, సామర్లకోట టీమ్ చేరుకున్నాయి. ఆ రెండు టీముల మధ్య ఉత్కంఠ భరితంగా పోటీ జరిగింది. ఈ కబడ్డీ పోటీల్లో తుని టీం విజేతగా నిలిచింది. తుని టీము మొదటి స్థానం కైవసం చేసుకోగా, రెండవ స్థానం సామర్లకోట టీం కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు చేతుల మీదగా మెమెంటోతో పాటు రూ.20,000ల నగదు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రథమ బహుమతి అందజేసిన జెడ్పీటీసీ పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబును, రెండో బహుమతి అందజేసిన పోకల సుబ్బారావును, మూడో బహుమతి అందజేసిన మద్దిపట్ల రామకృష్ణను, నాలుగో బహుమతి అందజేసిన సానిపిని తారకాంలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చలగళ్ళ దొరబాబు, మండల పార్టీ అధ్య క్షులు కందుల చిట్టిబాబు, అడబాల ఆంజనేయులు, జాస్తి వసంత్, ఓబిన్నివీరబాబు, పల్లపు విష్ణు చక్రం, పాము సూరిబాబు, చదలవాడ బాబీ, దోమల గంగాధర్, ఇళ్ళ అప్పారావు కాపు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు వ్యాఖ్యలపై ప్రభుత్వం పునరాలోచన చేయాలి

విశాలాంధ్ర - కాకినాడ : ఎస్సీ కార్పొరేషన్ నిధులు నవరత్నాలకు ఎలా మళ్లిస్తారన్న గౌరవ హైకోర్టు వ్యాఖ్యలను రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు పేర్కొన్నారు. ఎస్సీ కార్పొరేషన్ నిధులు మళ్లింపుపై హైకోర్టులో విచారణ వేగవంతం చేసి దళితులకు లీగల్‌గా న్యాయం చేయాలని, రూపాయి మళ్లించినా సంబంధిత అధికారి పై కోర్టును ఆశ్రయించవచ్చని వెల్లడించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రూ.7 వేల కోట్ల బడ్జెట్‌లో స్వయం ఉపాధికి ఖర్చు చేయాలని ఆదేశాలు ఇవ్వాలని కోరారు. భూమి కొనుగోలు పథకాన్ని అమలుపరచాలని, భూమి లేని పేదలకు భూములు కొనివ్వాలని ఆదేశాలు ఇవ్వాలని డిహెచ్‌పిఎస్ కోరుతోందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఉద్దేశం నెరవేర్చేలా హైకోర్టు సూచనలు మేరకు రాష్ట్ర ప్రభుత్వం వేగవంతంగా చర్యలు తీసుకోవాలని మధు డిమాండ్ చేశారు.

కలెక్టరేట్‌లో గ్రూప్-1 కంట్రోల్ రూం

-జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో జనవరి 8వ తేదీ, ఆదివారం ఏపీపీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమ్స్ జరగనున్న నేపథ్యంలో కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ డా. కృతికా శుక్లా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సందేహాలేవైనా ఉంటే కంట్రోల్ రూం నంబర్ల (9849903916, 8184838068)కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు. పరీక్షను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గండేపల్లి మండలం, సూరంపాలెంలోని ఆదిత్య విద్యా సంస్థల ప్రాంగణంలో ఏడు కేంద్రాల్లో పరీక్ష జరగనున్నట్లు వెల్లడించారు. మొత్తం 4,782 అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఉత్తమ ర్యాంక్ లక్ష్యం

విశాలాంధ్ర - కాకినాడ : స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించే దిశగా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు కోరారు. స్థానిక స్మార్ట్‌సిటీ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షన్‌పై ప్రజారోగ్య విభాగం, ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. శానిటరీ, ఎమినిటి, ప్లానింగ్ సెక్రటరీలతోపాటు పలువురు ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడీసీ నాగనరసింహారావు మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ దేశవ్యాప్త పోటీలో గత ఏడాది 101వ ర్యాంక్ సాధించామని, ఈ ఏడాది మరింత మెరుగైన ర్యాంక్ వచ్చేలా పనిచేయాలన్నారు. ఇందుకోసం ప్రజారోగ్య, టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాలు సమన్వయంతో ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలను అందించడంతోపాటు, క్లీన్ కాకినాడగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు నగరపాలక సంస్థ సిబ్బందికి ప్రజల తోడ్పాటు కూడా ఎంతో అవసరమన్నారు. అందరూ సహకరించినప్పుడే స్వచ్ఛ సర్వేక్షన్‌లో దేశ వ్యాప్తంగా మంచి స్థానంలో నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ మాధవి, నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి డాక్టర్ పృథ్వీచరణ్ తదితరులు పాల్గొన్నారు.

జీవో నెం.1 రద్దు చేయాలని టీడీపీ నిరసన

విశాలాంధ్ర - కాకినాడ : చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనను పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ జీవో నెం.1 నిరసనగా కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షు రాలు, మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్ పార్టీ జండాలు, ప్లకార్డుల తో నిరసన తెలిపారు. శనివారం కాకినాడ సంత చెరువు సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబు నాయుడుకి, తెలుగుదేశం పార్టీకి వస్తున్న జన ఆదరణ చూసి ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి ఎప్పుడో కాలం చెల్లిన పోలీస్ చట్టాలను బయటకు తీసి బూజు దులిపి అర్ధరాత్రి చీకటి జీవోలు ఇస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనకు వెళ్తే పోలీసులు అప్రకటిత ఎమర్జెన్సీ ప్రకటించి ఆయనను అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు.

యువతను నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం చేయాలి

విశాలాంధ్ర - గోపాలపురం : యువతను నవసమజ నిర్మాణంలో భాగస్వాములను చేయతమే ఐ వై ఏం ధ్యేయమని జానాబ్ బాధ్యులు జాణబ్ ఫరూక్ అన్నారు.శనివారం స్థానిక జామియా మసిధ్ లో మాట్లాడుతూ జనవరిలో నిర్వహిస్తున్నా స్టేట్ కాన్ఫరెన్స్ లోగోను ఐవైఎం సభ్యులు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐవైఎం ద్వారా యువకుల్లో నైతికతను పెంపొందింపజేసి నవ సమాజ నిర్మాణం లో భాగస్వాములు చేయడానికి కృషి చేయడం అభినందనీయం అని అన్నారు.జనవరి 28,29 తేదిల్లో నిర్వహిస్తున్నా రాష్ట్ర స్థాయి సదస్సును విశ్వాసం, ప్రగతి, ఆత్మగౌరవం నినాదంతో చేపడుతున్న తరుణంలో యువతరం ఈ కార్యక్రమంలో పాల్గొని ఐ వై ఎమ్ తో కలసి నైతిక సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జమాత్ బాధ్యులు జనాబ్ ఫారూఖ్ సభ్యులు అబ్దుల్ రహమాన్,బడే బాబు, ఇస్మాయిల్ ఖాన్, ఇస్ హాఖ్, హబీబుల్లాహ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల వసతి గృహాల వద్ద స్ట్రీట్ ఫుడ్ వద్దు

ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : స్థానిక ఆర్ట్స్ కాలేజీ సమీపంలో సాంఘిక సంక్షేమ కళాశాల విద్యార్థుల వసతి గృహాలు ఎదురుగా స్ట్రీట్ ఫుడ్ నడపడం సరైనది కాదని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతలపూడి సునీల్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు చదువుకునే సమయంలో స్ట్రీట్ ఫుడ్ వారు పెద్ద పెద్ద డీజే శబ్దాలతో చదువుకి ఇబ్బంది అవుతుందని ఆయన తెలిపారు. రాత్రి వేళల్లో కొంతమంది ఆకతాయిలు మద్యం సేవించి ఫుడ్ కోసం వచ్చి ఈవ్‌టీజింగ్ చేసే ప్రమాదం ఉందని దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఇక్కడి నుండి స్ట్రీట్ ఫుడ్‌ను వేరే చోటకు తరలించాలని సునీల్ డిమాండ్ చేశారు.

వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - గండేపల్లి : మండలంలో సీజన్ వ్యాధులతో పాటు ఇటీవల అనేక వైరస్ రోగాలు ప్రబలుతుండడం జరుగుతుందని అటువంటి ప్రజలకు రాకుండా ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి సౌమ్య సూచించారు. మండల కేంద్రమైన గండేపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు శనివారం ఏర్పాటు చేసిన ఆయా గ్రామ ఆరోగ్య సిబ్బందితో సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆయా గ్రామాల్లో వైద్య సిబ్బంది సేవలందించాలన్నారు. ఎక్కువగా టీబీ, క్యాన్సర్, నిమోనియా తదితర వ్యాధులు రావడం జరుగుతుందని అటువంటి వారి లక్షణలను గుర్తించి వారికి సరైన సూచనలు సలహాలు ఇవ్వడం ద్వారా వ్యాధులు ప్రభలకుండా ఉండేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. ఆయా గ్రామ సచివాలయాల వద్ద ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్‌లో ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండే ఆ గ్రామ పరిస్థితులను తెలుసుకుంటూ ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల మిడ్ లెవెల్ ప్రొవైడర్స్ పిహెచ్‌ఎన్ రూతమ్మ, హెల్త్ సూపర్వైజర్ చల్లారావు, జగ్గంపేట టీబి యూనిట్ సూపర్వైజర్ రామారావు, స్వామి నాయుడు, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగికి సన్మానం

విశాలాంధ్ర - మండపేట : వల్లూరు గ్రామంలో పోస్ట్‌మ్యాన్‌గా పనిచేస్తూ బదిలీపై రాయవరం వెళుతున్న వెలగల అజయ్ కుమార్ రెడ్డిని పోస్టల్ రిక్రియేషన్ క్లబ్ మండపేట ఆధ్వర్యంలో శనివారం ప్రధాన తపాలా కార్యాలయంలో తపాల ఉద్యోగులంతా ఘనంగా సత్కరించారు. అందరి మన్నలను పొందిన అజయ్ కుమార్ రెడ్డి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉద్యోగులంతా ఆకాంక్షించారు. పోస్ట్‌మాస్టర్ నల్లమిల్లి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కెవి నారాయణరావు, కొండపల్లి సూర్యనారాయణ, ఎండిఎం షరీఫ్, క్లబ్ కార్యదర్శి జి వెంకట్రావు, టీ పుల్లేశ్వరరావు, కే జానకి, కె ఈశ్వరరావు, సిహెచ్ శ్రీనివాస్, అనూష, ఎస్. దుర్గాదేవి, సీహెచ్ రామరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మండపేట పోస్టల్ రిక్రియేషన్ క్లబ్ చేయబడుతున్న కార్యక్రమాలను అభినందించారు.

రికార్డు స్థాయిలో ప్రొద్దు తిరుగుడు పంట

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలో రికార్డ్ స్థాయిలో ప్రొద్దు తిరుగుడు పంట వేశారు. మండల వ్యాప్తంగా దాళ్వా సాగుగా అనూహ్యంగా వంట నూనె ప్రొద్దు తిరుగుడు పంట గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం బాగా పెరిగింది. కూనవరం, కాటవరం ఈ రెండు గ్రామాలలో సుమారు 500 ఎకరాల్లో ప్రొద్దు తిరుగుడు పంట రైతులు సాగుచేస్తున్నారు. ఈ గ్రామాలకు కాకుండా ముగ్గళ్ళ, ఇనుగంటివారిపేట, మునికూడలి మొదలగు గ్రామాల్లో 30 నుండి 60 ఎకరాల్లో పంట సాగు అవుతున్నది. మొత్తం మీద మండలంలో 1200 ఎకరాల్లో ప్రొద్దు తిరుగుడు సాగు చేస్తున్నారు. గత సంవత్సరం రైతులు విభిన్నంగా ఆలోచించి ప్రొద్దు తిరుగుడు పంట సాగు చేసి అధిక లాభాలు పొందారు. దీనితో ఈ సంవత్సరం రైతులు రికార్డు స్థాయిలో పంట సాగు చేస్తున్నారు. ప్రొద్దు తిరుగుడు పంట అందాలను యువత కెమెరాల్లో బంధించడానికి పోటీ పడుతూ రోడ్ల పై బారులు తీరుతున్నారు.

9 నుంచి సౌత్‌జోన్ క్రీడా పోటీలు

విశాలాంధ్ర - కాకినాడ : జెఎన్‌టియుకె క్రీడా ప్రాంగణంలో ఈనెల 9వ తేదీ నుండి 12వ వరకు అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్శిటీస్ సహకారంతో జెఎన్‌టియుకె ఆధ్వర్యంలో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ ఖో-ఖో టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు ఉపకులపతి జివిఆర్ ప్రసాదరాజు తెలిపారు. ఈ నెల 9న ప్రారంభం కానున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ ఖో-ఖో టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా కాకినాడ ఎంపీ వంగా గీత, విశిష్ట అతిథులుగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కన్నబాబు, సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, గౌరవఅతిథులుగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ ఎం. రవీంద్రనాథ్‌బాబు హాజరవుతారన్నారు. ప్రత్యేక అతిథులుగా స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డాక్టర్ ఎ. భాస్కర్, ఖో-ఖో అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ టిఎస్ఆర్‌కె ప్రసాద్, జనరల్ సెక్రటరీ ఎం సీతారామిరెడ్డి, ట్రెజరర్ ఎల్. గోవిందరాజులు పాల్గొంటారన్నారు. ఈ టోర్నమెంట్‌కు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాలలోని 78 యూనివర్శిటీల నుండి 1200మంది క్రీడాకారులు మరియు 300మంది అధికారులు, కోచ్‌లు హాజరవుతున్నారన్నారు. జెఎన్‌టియుకె ఆధ్వర్యంలో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ ఖో-ఖో టోర్నమెంట్‌కు ఉపకులపతి ప్రసాదరాజు అధ్యక్షత వహిస్తారని, రెక్టార్ కెవి రమణ, రిజిస్ట్రార్ ఎల్ సుమలత, ఓఎస్‌డి డి కోటేశ్వరరావు, యూనివర్శిటీ గేమ్స్ & స్పోర్ట్స్ అడ్మినిస్ట్రేషన్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ & డిపిఎ సిహెచ్ సాయిబాబు, ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్లుగా వ్యవహరిస్తున్నారని యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ & టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి. శ్యామ్‌కుమార్ తెలిపారు.

గోడౌన్, టెంట్ హౌస్ కాలిపోయిన కేసులో నిందితుడి అరెస్టు



విశాలాంధ్ర - గొల్లప్రోలు : కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం గొల్లప్రోలులో బుధవారం గొల్లప్రోలు మెయిన్ రోడ్డు, పల్లపు వీధిలో ఉన్న గోనెసంచుల గోడౌన్, బరకాల గోడౌన్, టెంట్ హౌస్ గోడౌన్ కాలిపోయి ధ్వంసం అయిన కేసులో నిందితుడు మాదేపల్లి కిషోర్‌ను అరెస్టు చేసి పిఠాపురం కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు పిఠాపురం సీఐ వైఆర్‌కె శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్ఐ వినయ్ ప్రతాప్ మీడియాకు తెలియజేసారు. ఈ సందర్భంగా పిఠాపురం సిఐ మీడియాతో మాట్లాడుతూ కాకినాడ జిల్లా ఎస్పీ ఎం. రవీంద్రబాబు ఆదేశాలు మేరకు అదనపు ఎస్పీ పి. శ్రీనివాస్, కాకినాడ ఎస్పీడిఓ వారి పర్యవేక్షణలో వైఆర్‌కె శ్రీనివాస్ మరియు గొల్లప్రోలు ఎస్ఐ వినయ్ ప్రతాప్ తమ సిబ్బందితో సంఘటనా స్థలాన్ని పరిశీలించి, సిసి ఫుటేజ్ ఆధారంగా పెట్రోల్ పోసి గోడౌన్‌కు నిప్పు పెట్టి కాల్చినట్టుగా ఆ వ్యక్తిని గుర్తించినట్లు తెలియజేసారు.

యువగళం పాదయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 27వ తేదీ నుండి ప్రారంభిస్తున్న యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని బిసి సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ సుభాని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్ లో కార్యాలయం వద్ద జరిగిన శిక్షణ తరగతులకు పోలవరం నియోజకవర్గం నుండి తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు గన్నిన సురేంద్రనాథ్ చౌదరి, షేక్ సుభాని పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నామని, జగన్మోహన్ రెడ్డి పాలనలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న నిరుద్యోగ యువత భవిష్యత్తు కోసం బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండడం కోసం, రైతు శ్రేయస్సు కోసం, యువ గళం పేరుతో 400 రోజులు, 4000 కిలోమీటర్లు లోకేష్ ప్రారంభిస్తున్న పాదయాత్రకు టిడిపి నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాదయాత్రలో పాల్గొనాలని సుభాని తెలిపారు.

ఐఎన్టిఎస్ఓ లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర - ఏలూరు : 2022 నవంబర్ 10న విద్యార్థులకు నిర్వహించిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ పరీక్షలలో స్థానిక బాలాజీ నగర్ శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు సత్తా చాటారని ప్రిన్సిపాల్ మంత్రి సత్యనారాయణ తెలిపారు. 165 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి రెండవ దశకు అర్హత సాధించారన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ ఒలింపియాడ్ లో రారాజు శ్రీచైతన్య అన్నారు. విద్యార్థులు మరెన్నో విజయాలు సాధించాలని అభినందించి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో డీఎన్ సుధాకర్, ప్రైమరీ ఇన్చార్జి స్వాతి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి జ్యోతి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రికి డాక్టర్లు మంచి పేరు తేవాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర -కైకలూరు : మీ దగ్గరికి వచ్చిన రోగులను చిరునవ్వుతో పలకరించి వారికి ధైర్యం చెబితే అదే సగం అనారోగ్యాలను దూరం చేస్తుందని ఆ దిశగా వైద్యులు, వైద్య సిబ్బంది పనిచేసే ఆసుపత్రికి మంచి పేరు తేవాలని కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు కైకలూరు సి హెచ్ సి వైద్యులు, సిబ్బందిని ఉద్దేశించి అన్నారు. శనివారం కైకలూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కైకలూరు సిహెచ్ సి లో చాలావరకు స్పెషలిస్ట్ వైద్యులు నియామకం జరిగిందని వైద్యం అందించడంలో వారు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఆసుపత్రికి మంచి పేరు తేవాలని అన్నారు. నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో ఉన్న ఆసుపత్రి గనుక నిత్యం వందల సంఖ్యలో పేదలు తమ ఆసుపత్రి అవసరాలకు వస్తుంటారని వారికి ఇక్కడ మంచి వైద్యం దొరుకుతుందని నమ్మకం కలిగించవలసిన బాధ్యత ఆసుపత్రి సూపర్నెంట్ మరియు వైద్యులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ రాంబాబు, ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్,సర్పంచ్ డిఎం నవరత్నకుమారి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మీగడ వెంకట కృష్ణారావు, దూలం వీర శ్యామ్ ఫణి కుమార్,నాయకులు బట్రాజు శివాజీ,నిమ్మల సాయి, ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

బాదంపూడి హైస్కూల్ కు పూర్వ విద్యార్థుల విరాళం

విశాలాంధ్ర-ఉంగుటూరు : ఉంగుటూరు మండలం బాదంపూడి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎమ్. భాస్కర్ రావుకి 86-87 టెన్త్ బ్యాచ్ వారు తాము చదివిన హైస్కూల్ అభివృద్ధికి అరవై వేల రూపాయలు శనివారం పూర్వ విద్యార్థులు అల్లు శ్రీను, కప్పల శ్రీను చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాంబాబు మాష్టారు పాల్గొన్నారు. హై స్కూల్ అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఇవ్వడం అభినందనీయమని ప్రజాప్రతినిధులు అధికారులు గ్రామస్తులు పేర్కొన్నారు.

ఇదేంకర్మ మన రాష్ట్రానికి

విశాలాంధ్ర -భీమవరం: గ్యాస్, విద్యుత్, ఇతర నిత్యావసర ధరలు పెంపు, పింఛన్లు రద్దుతో పేద ప్రజలు అవస్థలు పెడ్తూ ఇదే ఖర్మ మన రాష్ట్రానికి అంటున్నారని టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు విమర్శించారు. శనివారం టిడిపి శ్రేణులు అంబేద్కర్ లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించి పేదల బాధలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలతో ప్రజల జీవన ప్రమాణాలు పాతాళానికి పడిపోయాయని పేదలందరు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో భాగంగా టిడిపి శ్రేణులు ప్రజలెదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు ఎద్దు ఏసుపాదం, క్లష్టర్ నాయకులు మాత సురేష్ బాబు, పోతుల బాబురావు, టిడిపి నాయకులు నాయకులు తమ్మినీడి నాగేశ్వరరావు, గంట త్రిమూర్తులు, మద్దుల రాము, చిలుకూరి రామకృష్ణచౌదరి తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆలోచనలు అద్భుత ఆవిష్కరణలకు మూలం కావాలి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: శ్రీవాసవి ఇంజనీరింగ్ కళాశాల లోని కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 24 గంటల హాకథాన్ ను శుక్రవారం నుండి శనివారం వరకు నిర్వహించారు. కలశాల అడ్మినిస్ట్రేషన్, ఈ- ఎడ్యుకేషన్, హెల్త్ కేర్, హాస్పిటాలిటీ, ట్రాన్స్ పోర్ట్, సోషల్ నెట్ వర్క్ తదితర అంశాలలో ఎదురయ్యే సవాళ్ళు

ఏమిటి సాంకేతికత ద్వారా వాటి పరిష్కారానికి ఏం చేయొచ్చు అన్న దానిపై విద్యార్థులకు పోటీని నిర్వహించారు. ఈ 24 గంటల హాకథాన్ లో శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాల తో పాటు మిగిలిన కళాశాలల నుండి 79 టీమ్ లు పాల్గొనగా మొదటి రోజు ముగిసే సరికి 30 టీమ్ లు ఎలిమినేట్ అవగా మిగిలిన టీమ్ ల నుండి మొదటి 10 స్థానాలలో నిలిచిన వాటిని ప్రాజెక్ట్ ప్రెజెంటేషన్ కు అనుమతించారు. వాటిలో నుండి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన వాటికి వరుసగా రూ.10 వేలు, రూ.6వేలు రూ.4వేల చొప్పున నగదు బహుమతి, ప్రశంసా పత్రాలను అందజేశారు. మొదటి బహుమతిని ద్వితీయ సంవత్సరం సి ఎస్ టీ, సి ఎస్ సి లకు చెందిన పి. ప్రణీత, ఎన్.హారివైష్ణవి, కె.అనూష, బి సుజన, ఎన్.సాయి దేవి లతో కూడిన టీమ్ గెలుచుకోగా, తృతీయ సంవత్సరం సి ఎస్ సి కు చెందిన కే. వెంకట శ్రీమౌనిక, ముత్త హర్షిత, ఎం.కె.పట్టాభి రామారావు, సి హెచ్.వి.భద్ర గుప్త, కే సుబ్బారావు లతో కూడిన ద్వితీయ బహుమతిని గెలుచుకుంది. తృతీయ బహుమతిని కళాశాలకు చెందిన సిఎఐ బ్రాంచి విద్యార్థులు గెలుచుకోగా కన్సోలేషన్ బహుమతిని ఇతర విద్యార్థులు గెలుచుకున్నారు. కళాశాలలో శనివారం సాయంత్రం నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల పాలక వర్గ అధ్యక్ష కార్యదర్శులు గ్రంథి సత్య నారాయణ, చలంచర్ల సుబ్బారావులు పోటీలో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ ఇలాంటి సాంకేతిక అభివృద్ధి పోటీలలో పాల్గొనడం ద్వారా మీ ఆలోచనలను ఆవిష్కరణల దిశగా మార్చుకునే అవకాశం ఉంటుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నాకర్ రావు, టెక్నికల్ డైరెక్టర్ చెక్కా అప్పారావు, ప్రధాన కో ఆర్డినేటర్ డాక్టర్ రాజా రమేష్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.జయ కుమారి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో హాకథాన్ కో ఆర్డినేటర్లుగా వ్యవహరించిన అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - నరసాపురం : పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. శనివారం నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం నరసాపురం నియోజకవర్గం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి జోగి రమేష్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ముదునూరి ప్రసాదరాజు 146 రోజులు గడపగడపకు కార్యక్రమంలో ప్రతి సచివాలయం నకు, ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు ప్రజలు విన్నవించిన సమస్యలను పరిష్కరించడంలో ముందున్నారని అన్నారు. జిల్లా జాయింటు కలెక్టరు జెవి మురళి మాట్లాడుతూ ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడం కోసం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ చీఫ్ విఫ్, శాసన సభ్యులు ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ నరసాపురం నియోజకవర్గంలో రూ.23 కోట్లతో రెండు మెయిన్ రోడ్లకు శంకుస్థాపన చేయడం, రూ.4 కోట్ల 50 లక్షలతో మంచినీటి పథకానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాలు సలహా కమిటీ చైర్మన్ బర్రి లీలా,యం బి సి చైర్మన్ పెంద్ర వీరన్న, డి సి యం యస్ చైర్మన్ వేంద్ర వెంకట స్వామి , మత్స్య కార్పొరేషన్ చైర్మన్ అంద్రాజు చల్లారావు , పురపాలక సంఘం చైర్పర్సన్ బర్రి శ్రీవెంకట రమణ, ఏ యం సి చైర్మన్ గుబ్బల రాధా కృష్ణ, జెడ్పిటిసి సభ్యులు బొక్కా రాధాకృష్ణ, తిరుమాని బాపూజీ,యం పి పి మైలాబత్తుల సోనీ, జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, గ్రామ ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అత్యుత్తమ బోధన

విశాలాంధ్ర - పాలకొల్లు: విద్యార్థులకు అత్యుత్తమ బోధన చేయడం ప్రభుత్వ లక్ష్యం అని డిసిఎంఎస్ మాజీ చైర్మన్, వైసీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి యడ్ల తాతాజీ అన్నారు.పాలకొల్లు ఎంఎంకె ఎన్ ఎం హైస్కూల్లో మిడ్ డే మీల్స్ కార్యక్రమంలో శనివారం యడ్ల తాతాజీ పాల్గొన్నారు.ప్రభుత్వ మెనూ ప్రకారం తీపి పొంగలి, పప్పుచారు, ఆకుకూర అన్నం విద్యార్థినీ, విద్యార్థులకు వడ్డించారు. తాతాజి కూడా స్కూల్ పిల్లలతో కలిసి కూర్చొని భోజనం చేశారు.ఈ సందర్భంగా తాతాజి మాట్లాడుతూ నాడు - నేడు ద్వారా 40 ఏళ్ళ విద్యావ్యవస్థను మార్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ దే అని కొనియాడారు. ప్రభుత్వ బడులకు జీవం పోసిన ఘనత వైయస్ జగన్‌కే దక్కుతుందన్నారు. విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకురావడం కోసం రూ. 27 వేల కోట్లు ఖర్చు చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడ్డాల వెంకటసత్యనారాయణ , మాస్టార్లు పి. రాజకుమార్, పి.ధర్మారావు, జి.లక్ష్మినారాయణ, యస్.సత్యవతి, వై.సీ.పి నాయకులు చెన్ను విజయ్, గంటా నరేష్, పాలపర్తి కృపనాథ్, పిల్లా శ్రీను, త్సవటపల్లి కృష్ణమోహన్.,దొంగ హరికృష్ణ, షేక్ వలి, కొండా గణేష్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం : అసహాయులను ఆదుకునేందుకు సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జెట్టి గురునాథరావు అన్నారు. స్థానిక అంబికా రెస్టారెంట్ వద్ద కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సినీ నటుడు, అంబికా హోటల్స్ అధినేత ఉక్కుర్తి దుర్గారావు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. కేక్ కటింగ్ అనంతరం పేదలకు దుప్పట్లు, చీరల పంపిణీ కార్యక్రమాన్ని జెట్టి గురునాథరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జెట్టి మాట్లాడుతూ జన్మదినోత్సవాలు, వివాహ వార్షికోత్స వాలు వంటి సందర్భాలలో సమాజ సేవ చేయడం అలవర్చుకోవాలని అన్నారు. పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేసిన దుర్గారావును అభినందించారు. ఈ కార్యక్రమంలో వయో వృద్ధుల సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు సమయమంత్రి రాధాకృష్ణ మూర్తి, లయన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్ మెంబర్ ఉక్కుర్తి సీతారామ్, పలు సంఘాలు, సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

మద్యం తరలిస్తున్న లారీ సీజ్

విశాలాంధ్ర - జీలుగుమిల్లి: లారీలో అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఇ బి సిఐ ఎస్. మణికంఠ రెడ్డి తెలిపారు. శనివారం ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర సరిహద్దు జీలుగుమిల్లి చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఈ మద్యాన్ని గుర్తించినట్లు సీఐ తెలిపారు 6 మద్యం సీసాల ఖరీదు రూ.46 80లు ఉంటుందన్నారు. లారీ డ్రైవర్ గంజి మాల్యాద్రి పై కేసు నమోదు చేసి లారీని సీజ్ చేసి జంగారెడ్డిగూడెం ఎస్ ఇ బి స్టేషన్ కి తరలించినట్లు తెలిపారు.

చింతపల్లి శ్రీనివాస్‌కు సర్జరీ బాధ్యత తీసుకుంటా

- మాజీ ఎమ్మెల్యే శివరామరాజు

విశాలాంధ్ర - ఉండి : ఒక పేద కుటుంబానికి చెందిన చింతపల్లి శ్రీనివాస్ గత కొన్ని రోజులు క్రితం రోడ్డు ప్రమాదానికి గురై ఒక కాలు పూర్తిగా మూడు ముక్కలుగా విరిగినందున కాలు సర్జరీకి సంబంధించిన వైద్యం ఖర్చులు శభాష్ చంద్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో తాను బాధ్యత తీసుకుంటానని మాజీ ఎమ్మెల్యే వేటుకుడి వెంకట శివరామరాజు చింతపల్లి శ్రీనివాస్ కుటుంబానికి భరోసా ఇచ్చారు. శనివారం చింతపల్లి శ్రీనివాస్ నివాసానికి వెళ్లి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన శివరామరాజు మాట్లాడుతూ శ్రీనివాస్ రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో శ్రీనివాస్ కుటుంబం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులకు గురవుతుందని అందుకు వారి కుటుంబానికి సేవా సంస్థ భరోసాగా ఉంటుందని తెలిపారు. శ్రీనివాస్ కాలు మూడు ముక్కలు కావడంతో మూడు ఆపరేషన్లు పడుతున్నాయని తెలిపారు.శ్రీనివాస్ త్వరగా కోలుకొని జనజీవన స్రవంతిలో తిరగాలని ఆకాంక్షించారు.

రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన సీఎం

విశాలాంధ్ర- తణుకు: ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో వచ్చినట్టారని మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ విమర్శించారు. శనివారం కొనాల గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు సంక్షేమం అందిస్తున్నామని చెప్తూ నవరత్నాలు అని చెప్పి ప్రజలను మోసగిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఎప్పుడు వస్తాయో కూడా తెలియని పరిస్థితిలో ఉన్నారన్నారు. ప్రభుత్వ రంగాల్లో ఉన్నటువంటి ప్రభుత్వ ఉద్యోగులందరికీ కూడా జీతాలు సరైన టైమ్ కి ఇవ్వలేనటువంటి పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం ఉందన్నారు. రాబోయే రోజుల్లో జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపటానికి ప్రజలు ఇప్పటికే సంసిద్ధమై ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి తణుకు మండల అధ్యక్షులు పితాని మోహన్, గ్రామ పార్టీ అధ్యక్షులు పంపన నరసింహమూర్తి,బూత్ కన్వీనర్ సనమండ్ర కిరణ్, పుట్టా మోహన్, గూడవల్లి శ్రీనివాసు,గూడవల్లి నరసింహ మూర్తి, బొర్రా శ్రీను,మెరిపే అమృతరావు, సనమండ్ర శ్రీను,ములగపాటి రామకృష్ణ, శీలి మనోహర్, బొందల వెంకటేసులు, మరియు మండల,గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కరోనా కష్టకాలంలోనూ ఆగని సంక్షేమం

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం: వైకాపా అధికారంలోకి వచ్చిన గత 42 నెలలలోనూ 22 నెలలపాటు కరోనా ఎదుర్కొన్నామని అయినా ఆ కష్ట కాలంలో కూడా జగనన్న సంక్షేమం ఎక్కడ ఆగలేదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు.తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో శనివారం కొత్తగా మంజూరైన లబ్ధిదారులకు పెన్షన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు కాపాడడమే ప్రథమ కర్తవ్యం గా ముఖ్యమంత్రి జగ న్ కరోనాను దీటుగా ఎదుర్కొన్నారన్నస్తు. ప్రతి గ్రామంలోనూ సచివాలయం రైతు భరోసా కేంద్రం ఆరోగ్య కేంద్రం డిజిటల్ లైబ్రరీ పాల సేకరణ కేంద్రాలు వంటి భవనాలు నిర్మించి వైకాపా ప్రభుత్వం ఆస్తులను పెంచిందన్నారు. ఈ సభలో జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ కైకాల శ్రీనివాసరావు, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కొలుకులూరి ధర్మరాజు, పెంటపాడు ఎంపీపీ దాసరి హైమావతి, ఏఎంసి వైస్ చైర్మన్ జామి కృష్ణ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైకాపా నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు. సభ అనంతరం ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు కొత్తగా పెన్షన్ కార్డులను అందజేశారు.

పాదర్శకంగా అభివృద్ధి పథకాలు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. శనివారం చినతాడేపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ విపక్షాలు ప్రజలకు అందుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నాయన్నారు. ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. డ్రైనేజీలు, రోడ్లు, పంచాయతీల అంతర్గత రహదారులు అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిచ్చుకల రాజారావు. ఎంపిపి పొనుకుమాటి శేషులత, ఎమ్మార్వో అప్పారావు, పంచాయితీ కార్యదర్శులు రవిచంద్ర, రమేష్, మండలంలోని వివిధ గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్లు, సొసైటి బ్యాంక్ అధ్యక్షులు వైస్ ఎంపిపి రంగబాబు, సచివాల సిబ్బంది. వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - గొల్లప్రోలు : గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాల నందు శనివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. భారతీయ సంప్రదాయం తెలుగు సంస్కృతి ఉట్టిపడే విధంగా విద్యార్థులు వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి రంగవల్లులు తీర్చిదిద్దారు. భోగి మంటలు వేసి ఆ భోగి మంటల వద్ద విద్యార్థులు, కళాశాల సిబ్బంది డాన్స్‌లు చేస్తూ సందడి చేశారు. అంతేగాక ఘుమఘుమలాడేలా పలు రకాల పిండివంటలు తయారు చేశారు. సంకాంత్రి సంబరాల్లో భాగంగా గంగిరెద్దుల ఆటలు, హరిదాసు కీర్తనలు, ఎడ్లబండ్ల సవారీలతో విద్యార్థులు కేరింతలు కొట్టారు. ఎప్పుడూ ఫ్యాషన్ డ్రెస్‌ల్లో ఉండే ఇంజనీరింగ్ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి కనువిందు చేశారు. కళాశాల మహిళ సిబ్బంది, విద్యార్థినులు గోరింటాకు పెట్టుకుని, గాజులు గలగలలాడిస్తూ సంప్రదాయానికి అద్దం పట్టారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్, తూర్పు గోదావరి జడ్పీ వైస్ చైర్మన్ విద్యాసంస్థల అధినేత బుర్రా అనుబాబు, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బుర్రా అనురాధ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండగ అంటే కేవలం వేడుకలు మాత్రమే కాదని, తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలను చాటిచెప్పే మహోత్సవం అని కొనియాడారు. కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పూర్ణకుంభం పలువురు చూపరులను ఆకట్టుకుంటుంది. ఈ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ వైవిఎన్ రాజశేఖర్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది కళాశాల విద్యార్థులు సందడి వాతావరణం నెలకొల్పారు.

గ్రామ నాయకులను అభినందించిన నల్లమిల్లి

విశాలాంధ్ర - అనపర్తి : అనపర్తి మండలం మహేంద్రవాడలో ఇదేమి ఖర్మ-మన రాష్ట్రానికి సంపూర్ణంగా పూర్తి చేసిన గ్రామ నాయకులు, బూత్ ఇన్చార్జెస్, సెక్షన్ ఇన్ చార్జెస్‌లను రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అభినందించారు. శనివారం రామవరంలో ఈ సందర్భంగా పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రామకృష్ణారెడ్డికి శాలువా కప్పి రామకృష్ణారెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా తెలుగు రైతు కార్యదర్శి నల్లమిల్లి సుబ్బారెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జ్ వెంకటరెడ్డి, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, చంటి రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతిని ఆనందంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం : సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని డి.ఎస్.పి సత్యనా రాయణ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో పోలీసుల ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను డి.ఎస్పి సత్యనారాయణ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడా కారులను పరిచయం చేసుకున్నారు.అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ రానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎటువంటి జూదాలకు వెళ్ళొద్దని ప్రజలకు సూచించారు. సంక్రాంతి సందర్భంగా కోడి పందాలు,పేకాట, గుండాట జరగకుండా ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. కోడి పందాలు,పేకాట తదితర జూదాలు నిర్వహించినా ఆడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ బాల సురేష్,ఎస్ ఐ సాగర్ బాబు తదితరులు పాల్గొన్నారు .

అంబేద్కర్ అందరివాడు

విశాలాంధ్ర -భీమవరం: అంబేద్కర్ అందరివాడని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. అంబేద్కర్ సెంటర్‌లో అంబెద్కర్ కాంస్య విగ్రహాన్ని నెలకొల్పడానికి చొరవ చూపిన ఎమ్మెల్యేకు ఆయన క్యాంపు కార్యాలయంలో దళిత ఐక్య వేదిక నాయకులు శనివారం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంట సుందర్ కుమార్, పాలపర్తి జోనా, మరపట్ల మునియ్య, గెడ్డం జార్జ్, సాదె మహేష్, గొల్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన జర్నలిస్టుకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రోడ్డు ప్రమాదంలో గాయపడి రాజమండ్రి పట్టణంలో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ గవరవరం గ్రామానికి చెందిన తప్పెట్ల శ్రీనివాస్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం కొయ్యలగూడెం గ్రామానికి చెందిన విశ్వ బ్రాహ్మణ సంఘం కాత్యాయని పీఠం కార్పెంటర్స్ యూనియన్ సంఘ సభ్యులు రూ.6500 అతని స్నేహితుడు సుబ్రహ్మణ్యం కు అందజేశారు. తలకు బలమైన కావడంతో శ్రీనివాస్ కు సర్జరీ చేయడం జరిగిందని వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడని విషయం తెలుసుకున్న విశ్వబ్రాహ్మణ సంఘం ముందుకు వచ్చినట్టు జవ్వాది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాస రోజు శ్రీనివాస్, దార్ల రాంబాబు, నాని, పెయింటర్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతిని ఆనందంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం : సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని డి.ఎస్.పి సత్యనా రాయణ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానం లో పోలీసుల ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను డి.ఎస్ పి సత్యనారాయణ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడా కారులను పరిచయం చేసుకున్నారు.అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ రానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎటువంటి జూదాలకు వెళ్ళొద్దని ప్రజలకు సూచించారు. సంక్రాంతి సందర్భంగా కోడి పందాలు,పేకాట, గుండాట జరగకుండా ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు.ఎక్కడైనా కోడిపందాలు నిర్వహిస్తే పోలీసులకు,రెవెన్యూ అధికారుల కు సమాచారం అందించాలని సూచించారు.కోడి పందాలు,పేకాట తదితర జూదాలు నిర్వహించినా ఆడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ బాల సురేష్,ఎస్ ఐ సాగర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రాజవరంలో హౌసింగ్ డే

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండలం కేంద్రం రాజవరం గ్రామంలోని జగనన్న హౌసింగ్ కాలనీలో గృహ నిర్మాణ లబ్ధిదారులతో ఆత్రేయపురం మండల ప్రత్యేక అధికారి ఎంవి రామారావు, ఎంపీడీఓ నాతి బుజ్జి, హౌసింగ్ డిఈ ప్రసాద్, వైస్ గ్రామ సర్పంచి జానా మంగాయమ్మ, ఎక్స్ సర్పంచి కోమలి సత్యనారాయణ సమావేశం నిర్వహించి, గృహ నిర్మాణాలపై అవగాహన కల్పించారు. లే అవుట్‌లో గృహాలు మంజూరు అయ్యి, ఇంకా నిర్మాణాలు ప్రారంభించని వారు వెంటనే ప్రారంభించాలని అన్నారు. ఇప్పటికే గృహాలు నిర్మించుకొని, నివాసం ఉంటున్న వారి గృహాలను చూపించి, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు ఆసక్తి ఉంటే,డ్వాక్రా ద్వారా ఋణ సదుపాయం కూడా కల్పించి, అన్ని విధాలుగా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందనీ, ఇప్పటికే రోడ్డు, కరెంటు, వాటర్ సదుపాయాలు కల్పించడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ వెంకటరెడ్డి, ఏపీయం అప్పలకొండ, పంచాయతీ కార్యదర్శి ధర్మేంద్ర, వీఆర్వో చిన వీరయ్య, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

జనసేన కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలో బత్తుల ఆధ్వర్యంలో జనసేన కార్యాలయం ప్రారంభించారు. సీతానగరం గ్రామంలో స్థానిక ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్ వద్ద బత్తుల బలరామకృష్ణ, వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించారు. శనివారం బత్తుల వెంకటలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బత్తుల వెంకటలక్ష్మి మాట్లడుతూ సీతానగరం మండలంలో నేటి వరకు జనసేన కార్యాలయం లేక పోవడంతో జనసైనికులు, నాయకులు చాలా ఇబ్బంది పడ్డారని అది గుర్తించి ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీ కార్యాలయం స్థాపించాలని ధృడంగా నిశ్చయించుకొని ఈ పార్టీ కార్యాలయం ప్రారంభించడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మట్టా వెంకటేశ్వరరావు, మద్దాల యేసు పాదం, ప్రశాంత్ చౌదరి, సత్తిబాబు, పోసిరత్నం, హరీష్, కిమిడి శ్రీరామ్ మొదలగు వీర మహిళలు, జన సైనికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

12వ డివిజన్‌లో గడపగడపకు ప్రభుత్వం

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి శనివారం 12వ డివిజన్ నూకాలమ్మ మాన్యం ప్రాంతంలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మూడున్నరేళ్ళ ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించిన లబ్ధిని వివరించారు. కౌడ చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తికుమార్, మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్, పలువురు మాజీ కార్పొరేటర్లు, అధికారులు ఆయన వెంట ఉన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సత్వరమే పరిష్కరించాల్సిందిగా అక్కడే ఉన్న అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో పేదల ప్రతి కష్టానికి ఒక్కొక్క పథకం అమలులో ఉందన్నారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ విద్య, వైద్యానికి ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారన్నారు. నిత్యం పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం జగన్ వచ్చే ఎన్నికల్లో కూడా మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్లు మీసాల ఉదయ్ కుమార్, పసుపులేటి వెంకటలక్ష్మి, మాజీ కార్పొరేటర్లు నల్లబెల్లి సుజాత, నందం, కర్రీ శైలజ, డిఈ మాధవీ, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తజన సంద్రంలో వాడపల్లి దివ్య క్షేత్రం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమల తిరుపతి వాడపల్లి ఏడువారాల వెంకన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తులతో ఆలయ ప్రాంగణమంతా దద్దరిల్లింది. రాష్ట్ర నలుమూలల నుంచి ఆ ఏడు వారాల వెంకన్న దర్శించుకోవడం కోసం రాత్రి వేళలో సుదూర ప్రాంతాల నుంచి కొంతమంది భక్తులు నడిచి ఆలయానికి చేరుకున్నారు. వివిధ వాహనాలలో మరికొంతమంది భక్తులు గుడికి వచ్చి దర్శించుకోగా వశిష్ట గోదావరిలో ముందుగా పుణ్య స్నానాలు ఆచరించి గుండ్లు కొట్టించుకుని వారి మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారి ఆలయం చుట్టూ ఏడు ప్రదక్షిణాలు చేసి గోవిందా గోవిందా అంటూ ఆలయ ప్రాగణమంతా మారుమరోగిస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాన్ని పూలదండలతో సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, పర్యవేక్షకులు ఎం. రాధాకృష్ణ, శ్రీదేవి, సిబ్బంది రామానుజన్, ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం భాను, ఏపుగంటి కనకారావు, రొట్టె రాజబాబు, ఆలయ అర్చకులు సిబ్బంది ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్న దానం, ప్రసాదాల పంపిణీ, త్రాగునీరు సరఫరా, తాత్కాలిక టెంట్లు, తదితర ఏర్పాట్లు చేశారు. ఆత్రేయపురం ఎస్ఐ సిహెచ్ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది వాడపల్లిలో ట్రాఫిక్‌ను నియంత్రించి ఆలయం ఆవరణలో శాంతిభద్రతలు అదుపు చేశారు.